# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 345 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 22 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ కన్నుమూత



న్యూఢిల్లీ, జులై 21 (నమస్తే ఉదయం) కేరళ మాజీ సీఎం, సీపీఎం సీనియర్ నేత వీఎస్ అచ్యుతానందన్(101) సోమవారం కన్నుమూశారు. పేదల పక్షపాతిగా, భారత్‌లో వామపక్ష ఉద్యమంలో చివరి సీనియర్ నాయకుడిగా ఆయన ప్రసిద్ధి చెందారు. ఎనిమిది దశాబ్దాల తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఆయన కమ్యూనిస్ట్ పార్టీ ప్రగతికి విశేష కృషి చేశారు.

## ఉపరాష్ట్రపతి పదవికి ధన్‌ఖడ్ రాజీనామా

రాష్ట్రపతి ముర్ముకు రాజీనామా లేఖ

ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి

తక్షణమే అమల్లోకి రాజీనామా




న్యూఢిల్లీ, జులై 21 (నమస్తే ఉదయం)

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రీతిలో తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాలను చూపుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం ఈ రాజీనామా తక్షణమే అమలులోకి వస్తుంది. ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడానికి మరియు వైద్య సలహాను పాటించడానికి తాను తక్షణమే రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా లేఖలో వెల్లడించారు. స్థిరమైన మద్దతు మరియు సహకారం అందించారంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మంత్రివర్గ సభ్యులకు వారి అమూల్యమైన సహకారం మరియు మద్దతు పట్ల ధన్‌ఖడ్ ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలంలో చాలా నేర్చుకున్నానని, పార్లమెంటు సభ్యుల నుంచి తనకు లభించిన ఆప్యాయత, నమ్మకం మరియు ప్రేమను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని ఆయన అన్నారు. తన పదవీ కాలంలో భారతదేశ ఆర్థిక పురోగతి, అభివృద్ధిని చూసినందుకు ధన్‌ఖడ్ గర్వంగా ఉన్నట్లు పేర్కొన్నారు. "భారత్ ప్రపంచ ఖ్యాతి, అద్భుతమైన విజయాలతో నేను గర్వపడుతున్నాను. దేశం ఉజ్వల భవిష్యత్తుపై నాకు గట్టి నమ్మకం ఉంది" అని ఆయన తన వీడ్కోలు సందేశంలో తెలిపారు.

## అవినీతి జస్టిస్‌పై అభిశంసన

### తీర్మానంపై రెండొందల మంది ఎంపీల సంతకం



న్యూఢిల్లీ, జులై 21 (నమస్తే ఉదయం)

అవినీతికి పాల్పడిన అలహాబాద్ హైకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మపై వేటు పడనుంది. భారీగా నోట్ల కట్టలు పట్టుబడిన కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయనపై అభిశంసన తీర్మానాన్ని పెట్టారు పలువురు ఎంపీలు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజునే పార్టీలకతీతంగా ఇరు సభల్లోని 200ల మంది ..మిగతా 2లో



## పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు కాంగ్రెస్ పట్టు

ఉభయ సభల్లో రభస

తొలి రోజు సభలో విపక్ష సభ్యుల డిమాండ్‌ను నెరవేర్చిన సర్కారు

సభ్యులు కోరుకున్నన్ని రోజులు చర్చ : రాజ్యసభ ఛైర్మన్

న్యూఢిల్లీ, జులై 21 (నమస్తే ఉదయం)

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు లోక్ సభ, రాజ్యసభలో విపక్షాలు పట్టుపట్టాయి. భారత్ - పాక్ కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 24 సార్లు చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డాయి. దీనిపై పార్లమెంటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ చీఫ్, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గేతో పాటు ఇతర విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'లపై చర్చ కోసం రూల్ 267 కింద వారు రాజ్యసభలో వాయిదా నోటీసులను అందించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన అంశాలపై చర్చలో పాల్గొనేందుకు నిరాకరించారు. పహల్గామ్ ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'లపై రెండు రోజుల పాటు ఉభయ సభల్లో చర్చించాలని జీరో అవర్‌లో ఖర్గే డిమాండ్ చేశారు. దీనిపై విపక్ష ఎంపీలంతా పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో ..మిగతా 2లో

## యూరియా కొరత లేకున్నా కొందరు అసత్య ప్రచారాలు

అంటువ్యాధులు ప్రబలకుండా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి

25 నుంచి కొత్త రేషన్ కార్డులు

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జులై 21 (నమస్తే ఉదయం)

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని.. ఇది తక్కువ వర్షపాతమని సీఎం పేర్కొన్నారు. అయితే గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 150 బృందాలను ఏర్పాటు- చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే బృందాలను పంపిస్తున్నామని చెప్పారు. పోలీస్ కమిషనరేట్లల్లోని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటు- కారణంగా జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని వారికి వివరించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ ..మిగతా 2లో



## కుమురంభీం కన్జర్వేషన్ రిజర్వ్ నిలిపివేత

ప్రభుత్వం ఉత్తర్వులు

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రులు, ఆదివాసీ నాయకులు

హైదరాబాద్, జులై 21 (నమస్తే ఉదయం)

'కుమురం భీం కన్జర్వేషన్ రిజర్వ్'ను ఏర్పాటు చేస్తూ ఇచ్చిన జీఓ 49ని రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపేసింది. ఈ ..మిగతా 2లో

## 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

సాధ్యం కాదని తెలిసీ బీసీ ఓట్ల రాజకీయం

రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు

ఢిల్లీలో మీడియా సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్



హైదరాబాద్, జులై 21 (నమస్తే ఉదయం)

బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు- బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై ..మిగతా 2లో

## మెజార్టీ పరిషత్‌లు గెలుచుకుంటాం

హరీశ్ రావు ధీమా

ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు రివర్స్ అయ్యాయి: హరీశ్ రావు

తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఇదివరకు ఏపీలో 10 ఎకరాలు వచ్చేదన్న హరీశ్ రావు

ఇప్పుడు ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో రెండు ఎకరాలు వస్తోందన్న మాజీ మంత్రి



హైదరాబాద్, జులై 21 (నమస్తే ఉదయం)

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక భూముల ధరలు రివర్స్ అయ్యాయని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఒకప్పుడు తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఏపీలో పది ఎకరాలు వచ్చేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఏపీలో ఎకరం భూమి అమ్మితే తెలంగాణలో రెండు ..మిగతా 2లో

# 126న జరిగే చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

## సీఐటీయు అధ్యక్షుడు ఘట్టన్న




గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 21(నమస్తే ఉదయం) రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, 26 న జరిగే సి డి ఎం ఏ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి మున్సిపల్ కార్మికుల అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం)జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటిలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 26న అనగా శనివారం నాడు హైదరాబాదులో సి డి ఎం ఏ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపునిచ్చిందని, జిల్లాలోని మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన కష్టానికి వేతనాలు సక్రమంగా రాక, ఉద్యోగ భద్రత లేక,వేతనాలు పెంచకుండా మున్సిపల్ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని సుప్రీంకోర్టు సూచించిన, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి మాట్లాడుతూ... గత కొన్ని దశాబ్దాలుగా మునిసిపాలిటిలలో ప్రజలకు సేవలు అందిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు.జిల్లాలో కార్మికులకు సంబంధించిన పిఎఫ్ నగదు ఆరు నెలల నుండి కార్మికుల ఖాతాలో సక్రమంగా జమ కావడం లేదని, దీనివల్ల కార్మికులు తమ అవసరాల కోసం పిఎఫ్ వినియోగించుకుందామంటే అధికారులు అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అధికార యంత్రాంగం చేసే బాధ్యతరాహిత్యమైన పనులకు కార్మికులు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సంబంధించిన ఈఎస్ఐ కూడ సక్రమంగా అమలు కావడం లేదని, కార్మికులు రోగాల బారిన పడితే,తమ సొంత డబ్బులతో ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం స్పందించి పిఎఫ్, ఈఎస్ఐ లు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మరణించిన కార్మికులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికుల చేస్తున్న పోరాటాలకు సీఐటీయు అండగా ఉంటుందని,26 న హైదరాబాద్ లో జరిగే సి డి ఎం ఏ ముట్టడి కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా కోశాధికారి మహేష్ కుమార్ ఉపాధ్యక్షులు సంజీవరాజు, ఆనంద్ సహాయ కార్యదర్శులు రాకేష్, రాజు, మధు, గద్వాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ, హెచ్ రవి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.



# ఒకే సారి నాలుగు ఇండ్లలో చోరీ


గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 21(నమస్తే ఉదయం)జిల్లా కేంద్రంలో ఒకే రాత్రి తాళం వేసిన నాలుగు ఇళ్లలో చోరీ పాల్పడినట్లు గద్వాల టౌన్ పోలీసులు తెలిపారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం గద్వాల మున్సిపాలిటి పరిధిలోని వేణు కాలనీలో నివసిస్తున్న బుగ్గారెడ్డి, సాయిప్రకాష్, అశోక్ , శ్రావణ్ ఇండ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లారు.సోమవారం తెల్లవారుజామున అశోక్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు బీరువా పగలగొట్టే క్రమంలో భారీగా శబ్దం రావడంతో స్థానికులు కేకలు వేయడంతో దొంగలు అక్కడ నుంచి పరారయ్యారు. వెంటనే చరవాణిలో పోలీసులకు, ఇంటి యజమానులకు సమాచారం అందించారు. ఎస్ఐ కళ్యాణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించారు. ఇంట్లో వస్తువులను చిందరవందరంగా పడి ఉన్నాయి. అనుమానం వచ్చి మిగతా ఇండ్లలోకి వెళ్లి పరిశీలించగా తాళాలు పగులగొట్టి ఉండటాని గమనించగా ఇండ్లలో వస్తువులు చిందవందరంగా పడేసి వెళ్లారు. ఏ ఒక్కరి ఇంట్లో ఎలాంటి నగదు కాని బంగారు అభరణాలు చోరికి గురికాలేదని పోలీసులు తెలిపారు. పోలీసులు క్లూస్ టీం ద్వారా క్లూస్ ను సేకరించారు.జిల్లా కలెక్టరేట్, జిల్లా ఎస్పీ కార్యాలయాలకు కూత వేటు దూరంలో ఈ దొంగతనాలన్నీ అర్ధరాత్రి ఒకే సమయంలో జరగడంతో ఏదైనా గ్యాంగ్ జిల్లాలోకి వచ్చిందా..? అనే అనుమానాలు కలుగుతున్నాయి.



నదిలో గల్లంతైన వ్యక్తి కోసం గాలిస్తున్న జాలర్లు



గల్లంతయిన యువకుడు (ఫైల్ ఫోటో)



కారు ఢీకొని గాయాల పాలైన వ్యక్తి

# టూ వీలర్‌పై ఢీ కొట్టిన కారు

### ఒకరికి తీవ్ర గాయాలు, మరో వ్యక్తి ప్రమాదవశాతు డ్యాంలో పడి గల్లంతు

### గలంతైన యువకుడికి కోసం తీవ్రంగా గాలిస్తున్న పోలీసులు, జాలర్లు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 21(నమస్తే ఉదయం)జూరాల ప్రాజెక్టుపై ద్విచక్ర వాహనాన్ని ఓ కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో టూ వీలర్ నడుపుతున్న వ్యక్తికి తీవ్రగాయాలు కాగ, వెనుకాల కుర్చున్న యువకుడు ప్రమాదవశాత్తు కృష్ణానదిలో పడి గల్లంతయ్యాడు. ఈ ఘటన ఆదివారం రాత్రి జూరాల ప్రాజెక్టు మీద చోటు చేసుకుంది. కారు డ్రైవర్ నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమంటూ సీసి పుటేజ్ వీడియోలను పరిశీలిస్తే తెలుస్తోంది. ధరూర్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల్ జిల్లా మానవపాడు మండలం బూడిదపాడు(ఎ) గ్రామానికి చెందిన జానకి రాము, మహేష్ లు ఆదివారం సెలవు దినం కావడంతో జూరాల ప్రాజెక్టు సందర్శనకు వెళ్లారు. సందర్శన అనంతరం బైక్ పై గద్వాలకు తిరిగి వస్తుండగా అదే సమయంలో అమరచింత వైపు వెళ్తున్న కారు డ్రైవర్ కారును నిర్లక్ష్యంతో నడపడంతో జూరాల ప్రాజెక్టు 48 గేట్టు వద్ద వారి బైక్ ను ఢీకొట్టింది. బైక్ నడుపుతున్న జానకిరాముకు తీవ్ర గాయాలయ్యాయి. వెనకాల కూర్చున్న మహేష్ ప్రమాదవశాత్తు కృష్ణానదిలో పడి గల్లంతయ్యాడు. విషయాన్ని తెలుసుకున్న ధరూర్ ఎస్ఐ శ్రీహరి సంఘటన స్థలాని పరిశీలించారు. జాలర్ల సాయంతో నదిలోకి దిగి గాలింపు చర్యలకు చేపట్టారు. ఇప్పటి వరికి నదిలో పడి గల్లంతైన మహేష్ ఆచూకి లభించలేదు. జూరాల ప్రాజెక్టు 48 గేటు ముందు వరద ప్రవాహం లేకున్న లోతుగా ఉండటంతో కింద పడిన యువకుడు గాయాలై మృతి చెందియుంటాడని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## కుమురంభీం కన్జర్వేషన్ రిజర్వ్
# నిలిపివేత

మొదటి పేజీ తరువాయి...

మేరకు అటవీశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్, మహారాష్ట్రలోని తాడోబా టైగర్ రిజర్వ్‌ల మధ్య టైగర్ కారిడార్ ప్రాంతాన్ని 'కుమురం భీం కన్జర్వేషన్'గా ప్రకటిస్తూ మే 30న అటవీశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ అటవీ డివిజన్ల పరిధిలోని 1.49 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని దీని పరిధిలోకి తెచ్చారు. అయితే జీవో 49పై స్థానికుల్లో అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తమవడంతో మంత్రులు ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. జీఓ 49ని పక్కన పెట్టినందుకు మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఆదివాసీ సంఘాల నాయకులు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్‌లు ఉన్నారు. అనంతరం మంత్రి సురేఖ ఓ ప్రకటనలో..సీఎం ఆదేశాల మేరకు జీఓ 49ని అబేయన్స్(నిలుపుదల)లో పెడుతున్నట్లు తెలిపారు.

## యూరియా కొరత లేకున్నా
# కొందరు అసత్య ప్రచారాలు

మొదటి పేజీ తరువాయి...



చేశారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రతీరోజు జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలని సీఎస్ రామకృష్ణారావును ఈ సందర్భంగా సిఎం ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్‌మెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్టాక్ డిటైల్స్ ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు- కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండంటూ అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు- చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా సీఎం రేవత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతేకాదు రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇన్‌చార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని.. అలాగే ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ.. ఆందోళన అవసరం లేదని సీఎం అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

మొదటి పేజీ తరువాయి...

నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా?ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదని రామచంద్రరావు ప్రశ్నించారు. పార్టీని ఎలా నడిపించాలనే విషయంపై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చానని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. 46 సార్లు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదన్నారు. కానీ ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రులందరూ ఎప్పుడు అడిగితే అప్పుడు రేవంత్ రెడ్డికి సమయం ఇచ్చారని, మీ పార్టీ ముఖ్యమంత్రికి మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదు చెప్పాలన్నారు రామచందర్ రావు. మతపరమైన రిజర్వేషన్లను మేము వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం కేంద్రం బాధ్యత అని అని అంటున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ తీసుకువచ్చారన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టే అంశాలు కూడా న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, 2006లో అయ్యర్ కోహ్లీ కేసులో .. సుప్రీంకోర్టు మరోసారి కేశవనంద భారతి కేసు తీర్పు ను దగ్గర మరోసారి పునరుద్ఘాటించిం దన్నారు. తెలంగాణ బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రి ఆర్డినెన్స్ తెచ్చారని, న్యాయపర మైన చిక్కులు తెలిసి ...బీసీలను మోసం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు మద్దతు ఇచ్చాం.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎన్నికలు జరగకుండా ఉండేందుకు జరిగే ఎత్తుగడే ఈ మోసమని ఆయన ఆరోపించారు. తమిళనాడు తీర్పు నేపథ్యంలో ...తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టే పరిస్థితి లేదని, పార్టీ క్రమశిక్షణ దాటితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు రామచందర్‌రావు. నాయకులందరూ పార్టీ విధానాలకు లోబడే పని చేయాలని, ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రాజగోపాల్ రెడ్డి మధ్య సమస్యలు.. బీఆర్ఎస్ లో కవితకు పార్టీకి మధ్య గొడవలు ఉన్నాయన్నారు. ప్రతి పార్టీలోనూ గొడవలు ఉన్నాయి వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటామన్నారు.

# అవినీతి జస్టిస్‌పై అభిశంసన

మొదటి పేజీ తరువాయి...

మోషన్‌పై సంతకాలు చేశారు. అనంతరం ఆ పత్రాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అందజేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124, 217, 218 కింద జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎంపీలు అభిశంసన తీర్మానాన్ని సభలో ప్రవేశ పెట్టారు. ఈ మోషన్‌కు బీజేపీ, కాంగ్రెస్, జేడీయూ ఎంపీలతో పాటు సీపీఎం సభ్యులు కూడా మద్దతు తెలిపారు. అభిశంసన తీర్మానంపై సంతకాలు చేసిన వాళ్లలో రవిశంకర్ ప్రసాద్, రాహుల్ గాంధీ, సుప్రియా సూలే, కేసీ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు. ఎగువ సభలోనూ జస్టిస్ వర్మను తొలగించాలని తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు ఎంపీలు. 50 మంది ఆయనను తొలగించాలని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్‌ను కోరారు. ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నోట్ల కట్టలు దొరికిన వీడియోలు వైరలైన విషయం తెలిసిందే. ఢిల్లీ హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్న సమయంలో మార్చి 14వ తేదీన అతని ఇంటిలో రూ.500 నోట్ల కట్టలు బయటపడ్డాయి. దాంతో, ఆయనపై చర్యలకు ఆదేశించిన సుప్రీంకోర్టు.. ఇన్‌హౌజ్ కమిటీని ఏర్పాటు చేసింది. పంజాబ్, హర్యా హైకోర్టు చీఫ్ జస్టిస్ శీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జీఎస్ సంధవాలియా, కర్నాటక హైకోర్టు జస్టిస్ అను శివరామన్‌తో కూడిన కమిటీ ఓ నివేదికను మే 4వ తేదీన విడుదల చేసింది. అయితే.. కమిటీ నివేదికను కూడా జస్టిస్ యశ్వంత్ సవాల్ చేశారు.

## పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై
# చర్చకు కాంగ్రెస్ పట్టు

మొదటి పేజీ తరువాయి...

సభ కార్యకలాపాలకు ఆటంకం కలిగింది. 12 గంటలకు రాజ్యసభలో క్వశ్చన్ అవర్ ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈక్రమంలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను నేటికీ గుర్తించలేదన్నారు. ఉగ్రదాడి జరిగిన రోజున (ఏప్రిల్ 22న) పహల్గాంలో భద్రతా లోపాలు ఉన్నాయని స్వయంగా జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఆ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని అన్ని పార్టీలు కోరుకుంటున్నాయని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన కొన్ని వివరాలను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్), డిప్యూటీ ఆర్మీ చీఫ్, మరో సీనియర్ ఆర్మీ ఉన్నతాధికారి వెల్లడించారని ఖర్గే చెప్పారు.

## మెజార్టీ పరిషత్‌లు
# గెలుచుకుంటాం

మొదటి పేజీ తరువాయి...

ఎకరాలు వస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక తెలంగాణలో ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ, మరో రెండేళ్లు కాంగ్రెస్ పాలన కొనసాగితే భూముల రేట్లు సగానికి పడిపోతాయని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ చేసిన రుణమాఫీ 30 పైసలు, ఎగ్గొట్టింది 70 పైసలు అని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం రాష్ట్రంలోని 31 జిల్లా పరిషత్‌లలో 16-18 బీఆర్ఎస్ సొంతం చేసుకోబోతుందని తేలిందని అన్నారు. సిద్దిపేటలోని మెజార్టీ మండలాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎలా ఉండేది, కాంగ్రెస్ హయాంలో ఎలా అయిందో ప్రజలకు అర్థమైందని అన్నారు. 12 వేల ఉద్యోగాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో లక్షా 68 వేల ఉద్యోగాలు ఇచ్చారని ఆయన వెల్లడించారు. నాడు అశోక్ నగర్ వెళ్లిన రాహుల్ గాంధీ ఇప్పుడు పత్తా లేడని విమర్శించారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి అశోక్ నగర్‌లో విద్యార్థులు, నిరుద్యోగులు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు ఇబ్బందులు మొదలయ్యాయని అన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో కురిసిన వర్షానికి మూడు గంటల పాటు ట్రాఫిక్ జామ్





ఆరాంఘర్ అండర్ పాస్ నుంచి దుర్గా నగర్ వెళ్ళే దారిలో ఎక్కడికక్కడే నిలిచిపోయిన వాహనాలు



ఆరాంఘర్ చౌరస్తాలో చిందర వందరగా ట్రాఫిక్

బుద్వేల్, జూలై21(నమస్తే ఉదయం) : సోమవారం మధ్యాహ్నం 4గంటల కు కురిసిన వర్షానికి రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ చౌరస్తాలో ట్రాఫిక్ స్థంబించిపోయింది. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వరద నీరు నిలచి ఉండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. శివరాంపల్లి జాతీయ పోలీస్ అకాడమీ నుంచి ఆరాంఘర్ వైపు వచ్చే దారిలో రాందేవ్ బాబా మం దిరం సమీపంలో వరద నీరు రోడ్డుపై నిలచి రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. ఆరాంఘర్ అండర్ పాస్ లో వర్షం నీరు నిలిచపోవడంతో వాహనాలు కదలలేని పరిస్థితి నెలకొంది. దుర్గానగర్ చౌరస్తా వద్ద రోడ్డు పై వరద నీరు చేరి రాకపోకలు సాగలేదు. ఉ డంగడ్డ వైట్ ప్యాలెస్ వద్ద రోడ్డుపై కి వరద నీరు వచ్చి చేరడంతో వాహనాల రాకపోకలు స్తంబించిపోయాయి.

మూడు గంటల పాటు ఆరాంఘర్ నుంచి దుర్గానగర్, బండ్లగూడ, చాంద్రాయణగుట్ట వరకు వాహనాల రాకపోకలు స్తంభించిపోవడం తో వాహనదారులు కదలలేని పరిస్థితి నెలకొంది. వర్గం తగ్గాక మెల్లమెల్లగా వాహనాల రాకపోకలకు మార్గం ఏర్పడింది.

**ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 191 వద్ద, శివరాంపల్లి బెస్ట్ ప్రైజ్ వద్ద అదే పరిస్థితి :**

ఉప్పర్ పల్లి 191 పిల్లర్ నుంచి డీ మార్ట్ వరకు, శివరాంపల్లి మార్గంలో ఉన్న బెస్ట్ ప్రైజ్ వద్ద రోడ్డుపై వర్షానికి వరద నీరు రోడ్డుపైకి రావడంతో వాహనాలన్ని ఎక్కడిక్కడే ఆగిపోయాయి.

**రోడ్లపై వరద నీరు నిలవడం వల్లే ట్రాఫిక్ ఇబ్బందులు : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు**

సోమవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి రోడ్లపై నీరు నిలవడం కారణంగానే ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. శివరాంపల్లి రాందేవ్ బాబా మందిరం సమీపంలో, ఆరాంఘర్ అండర్ పాస్ వద్ద, దుర్గానగర్ చౌరస్తా లో, ఉడంగడ్డ వైట్ హౌజ్ వద్ద వరద నీరు రోడ్లపైకి రావడం కారణంగా గం టల తరబడి ట్రాఫిక్ సంబించి పోయింది. వరద నీరు రోడ్లపై నుంచి వెళ్లాక మెలిమెల్లిగా వాహనాలు ముందుకు కదిలాయి.




ప్రశంసా పత్రం అందుకుంటున్న వేము వందనం

## ప్రశంసా పత్రం అందుకున్న కవి, రచయిత వేము వందనం

రాజేంద్రనగర్, జూలై 21(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హేమావతి పేట(భవాని కాలనీ) కు చెందిన మాజీ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉ ద్యోగి, కవి, రచయిత వేమువందనం ప్రశంసా పత్రం అందుకున్నారు. నగరంలో మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ, సిటీ కల్చరల్చరల్ సెంటర్ లో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొని రచయిత, నటుడు సాహిత్య కళా భూషణ్ డాక్టర్ వేము వందనం తన స్వీయ కవిత

" నేను చూశాను" చదివినందుకు సన్మానించే ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమానికి

ముఖ్య అతిథి పూర్వ, ఉపాధ్యక్షుడు, పద్మశ్రీ, కళా ప్రపూర్ణ ఆచార్య కొలకలూరి ఇనాక్, సంస్థ గౌరవ అధ్యక్షులు, డా వి డి రాజ గోపాల్, మాజీ డైరెక్టర్ మైన్స్, జియాలజి ఇతర గౌరవ అతిథుల ద్వారా సన్మానం, జ్ఞాపికను అందుకున్నారు. సంస్థ గణాలకందరికీ డా వేము కృతజ్ఞతలు తెలియజేశారు.ద



నిండు కుండగా ఉస్మాన్ సాగర్ (గండిపేట) జలాశయం

## హైదరాబాద్‌లో జంట జలాశయాలకు జలకళ

రాజేంద్రనగర్,జూలై21(నమస్తే ఉదయం) వర్షాల కారణంగా భాగ్యనగరంలోని జంట జలాశయాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువన కురుస్తున్న వానల కారణంగా ఉస్మాన్‌సాగర్,హిమాయత్‌సాగర్‌లకు వరద ప్రవాహం పెరిగింది. ఈ నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తమై వరద ఉధృతిని పరిశీలిస్తున్నారు.సోమవారం వరకు ఉ స్మాన్‌సాగర్‌లో పూర్తిస్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా,ప్రస్తుత నీటిమట్టం 1782.80, హిమాయత్‌సాగర్‌లో పూర్తిస్థాయి నీటి మట్టం 1763.50, ప్రస్తుత నీటిమట్టం 1759.15 అడుగులు ఉన్నాయి.



బాబుల్ రెడ్డినగర్ లో వర్షం ఇబ్బందులు

## వర్షం వచ్చిందంటే చాలు బస్తీలు, రోడ్లన్ని జలమయం, ట్రాఫిక్ జామ్ , ప్రజల ఇబ్బందులు





ఉప్పర్ పల్లి 191 పిల్లర్ వద్ద రోడ్డు మీద ఆగిన వర్షం నీరు

బుద్వేల్, జూలై 21(నమస్తే ఉదయం): వర్షం పడిదంటే చాలు.. రాజేంద్రనగర్ సర్కిల్ లో రోడ్లు, బస్తీలు అనే తేడా లేకుండ అన్ని ప్రాంతాలు వరద నీటితో చెరువులను తలపిస్తున్నాయి. గతం లో ఎన్నడు లేని విదంగా ఈ మధ్య కాలంలో ఈ సమస్య మరంత ఎక్కువ అయ్యింది. గతంలో ప్రధాన రహదారులలోనే ఈ సమస్య ఉండేదని అనుకుంటే ఈ మధ్య కాలంలో బాబుల్రెడ్డినగర్ బస్తీ, కింగ్స్ కాలనీ తదితర ప్రాంతాలలో సైతం వరద నీరు చేరి ప్రజలను ఇబ్బందులను కలిగిస్తున్నాయి.

**అధికారులు ఈ రోడ్లపై దృష్టి పెట్టండి**

ఆరాంఘర్ అండర్ పాస్ లో నీరు నిల్వ ఉండకుండ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి. దాంతో పాటు శివరాంపల్లి రాందేవ్ బాబా మందిరం సమీపంలో, దుర్గానగర్ చౌరస్తాలో, ఉ డంగడ్డ వైట్ హైజ్ వద్ద, శివరాంపల్లి బెస్ట్ ప్రైజ్ వద్ద, ఉప్పర్పల్లి పిల్లర్ నెంబర్ 191 వద్ద ఇలా ప్రధాన రహదారుల్లో వరద నీరు నిల్వ ఉండకుండ ఉండాలంటే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




ఎస్‌బిఐ ఫౌండేషన్ సహకారంతో కొనుగోలు చేసిన వాహనాలకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ఐ ఐ ఆర్ ఆర్, బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు

## రాజేంద్రనగర్‌లోని ఐఐఆర్ఆర్‌కు కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ ద్వారా ఆర్థిక సహకారం అందించిన ఎస్బీఐ ఫౌండేషన్

బుద్వేల్, జూలై21(నమస్తే ఉదయం): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) కృషి దర్శన్ కార్యక్రమంలో బాగంగా రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ రైస్ రీసెర్చ్ (ఐసీఏఆర్) కు కార్పోరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో బాగంగా వివిధ రకాల సేవలను అందించింది. ఎస్బీఐ కృషి దర్శన్ కార్యక్రమం ద్వారా ఇచ్చిన నిధులతో ఏర్పాటు చేసిన కార్యక్రమాలను సోమవారం రెండు సంస్థల అధికారులు కలసి ప్రారంభించారు. ఎస్బీఐ సహకారంతో తెలంగాణ లో సుస్థిర వరి ఉత్పత్తికి నేరుగా చిత్తే వరి సాగు ప్రాజెక్టు ను ప్రారం భించారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాలలో తక్కువ ఖర్చు, తక్కువ నీటితో సాగు చేసే నేరుగా విత్తే వరి సాగు పద్ధతిని ప్రోత్సహించి రైతుల ఆదాయాన్ని పెంచడానికి దోహదపడుతుం ది. ఈ కార్యక్రమాలను రైతుల వద్దకు వెళ్లి వారికి అవగాహన కల్పించడం కోసం రెండు వాహనాలు ఎస్ బీఐ కిసాన్ సారదీ, ఎస్బీఐ కృషి దర్శన్ ల పేరుతో ఐఐఆర్ఆర్ కు బహుకరిం చారు. ఈ రెండు బస్సులలో నేరుగా విత్తే వరి రకాల గురించి అవగాహన కల్పించడంతో పాటు మట్టి పరీక్షలను చేయడం, శాస్త్రవేత్తలను గ్రామాలకు తీసుకువెళ్లి రైతులకు అవగాహన కల్పిం చడం లాంటి కార్యక్రమాలను చేపడతారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఐఐఆర్ఆర్ లో అటోమెటెడ్ వెధర్ సెన్సార్ లతో కూడిన రెయిన్ అవుట్ షెల్టర్ ను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, ఎస్బీఐ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ ప్రకాశ్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సం చాలకులు డాక్టర్ ఎం.యాకాద్రి. ఆటారీ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా, ఐఐఆర్ఆర్ కు చెందిన డాక్టర్ ఆర్ మహేందర్ కుమార్, డాక్టర్ ఎంబీబీ ప్రసాద్ బాబు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.




శివరాంపల్లి వేజ్ బాయ్ బాల నివాస్‌లో ఉంటున్న చిన్నారులకు బ్లాంకెట్ లు పంపిణీ చేసిన బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది

## అనాధ విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా చేయూత

బుద్వేల్, జూలై21(నమస్తే ఉదయం): శివరాంపల్లిలో గల వేజ్ బాయ్ బాల నివాస్ ( హైదరాబాద్ చిల్డ్రన్స్ ఎయిడ్ సొసైటీ) లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది సోమవారం బ్లాంకెట్స్ ను పంపిణీ చేశారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ పథకం ద్వారా బ్యాంకు 118వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్యాంకు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు బ్లాంకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది. భీమనపల్లి విటోభా, విశ్రాంత సీనియర్ మేనేజర్ శృంకల, మేనేజర్ సత్యనారాయణ, ప్రభాకర్ రెడ్డి , మహేశ్, పవన్, వేజ్బాయ్ బాల నివాస్ సిబ్బంది వి.రవీందర్, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

## రాజేంద్రనగర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుట్ట రమాదేవి

న్యూఢిల్లీ, జూలై 21(నమస్తే ఉదయం)మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్టసభల్లో వెంటనే చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుట్ట రమాదేవి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మహిళా కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, మహిళల ప్రాతినిధ్యం పెంచాలని కోరారు. "మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు మహిళానాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.






ఢిల్లీ ఏఐసీసీ ప్రధాన కార్యాలయం వద్ద తెలంగాణ మహిళా కాంగ్రెస్ ధర్నా లో పాల్గొన్న రాజేంద్రనగర్ మహిళ అధ్యక్షురాలు పుట్ట రమాదేవి

## తెలంగాణాలో అమ్మవార్ల ఫలహారం బండ్లు యువతలో
# ఆత్మగౌరవాని, ఐక్యతను, భక్తి శ్రద్ధలను పెంపొందిస్తాయి

### అమ్మ వారి కృపా కటాక్షాలు ఎల్లవేళల ప్రజలపై ఉండాలి:
### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, జూలై 21 (నమస్తే ఉదయం) బోనాల పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం పలు డివిజన్ లలో నిర్వహించిన ఫలహరం బండ్ల ఊరేగింపులో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... ఉత్సవాలు, జాతరలు మన సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయియన్నారు. నేటి తరం యువతకు వీటి గురించి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఉరేగింపులో కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, డీజే పాటలతో, డప్పుల వాయిద్యాల ఎంతగానో చూపరులను ఆకట్టుకున్నాయి. మహిళలు, చిన్నారులు, యువకుల ఎంతో ఉత్సాహంగా వెంట రాగా ఊరేగింపులు ఎంతో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బేగంపేట శ్రీనివాస్ రెడ్డి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, సాయి, కలికోట శంకర్, బాలరాజ్, శ్రవణ్, మల్లేష్ యాదవ్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, కుమార్ యాదవ్, సప్పిడి భాస్కర్, రమాదేవి, గంధం చంద్రశేఖర్, అరుణ్ గౌడ్, బాకీ, రాకేష్, పర్వేజ్, అనిల్ యాదవ్ బత్తుల, శ్రీ జై భవాని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ బండారి నవీన్ గౌడ్, యాదవ సంఘం సభ్యులు, ఉదయ్ మిత్రమండలి, అంజి రెడ్డి, రవి ముదిరాజ్, పుష్ప రాజ్, మైకేల్, శ్రీధర్ గౌడ్, రాము గౌడ్, శంకర్, రామేశ్వర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదు



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు బి ఎస్ కేశవ్



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

### మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్
### గద్వాలలో బిసి నాయకత్వాన్నికి తీరని అన్యాయం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 21(నమస్తే ఉదయం) గత ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడిన కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదని మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అన్నారు. సోమవారం సోమవారం జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేసు మాట్లాడుతూ... గద్వాల్ నుండి గాంధీభవన్ వరకు పాదయాత్ర చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అదిష్టానాన్ని హెచ్చరించారు. గల్లి నుండి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఎస్సీ ఎస్టీ, బీసి మైనార్టీ ప్రజల మెజార్టీతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని అలాంటి ప్రభుత్వంలో గద్వాల ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల ఎదుగుదలను అణచివేతకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గురి చేస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. సోమవారం జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ......గత అసెంబ్లీ ఎన్నికల ముందు గద్వాలలో బలహీన పరిస్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీని బలోపేతం కోసం అధిష్టాన పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య నేతృత్వంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారని అన్నారు.సరిత తిరుపతయ్య నాయకత్వంలో పార్టీ బలోపేతానిలి కృషి చేయడం జరిగిందని, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో సరిత ఓటమి పాలైన కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని గంపెడు ఆశలతో నాయకులు కార్యకర్తలు ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పుకోకుండానే పాత నాయకులను కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఓట్లు వేసింది మేము... సంక్షేమ, అభివృద్ధి ఫలాలు వారికా అని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు అనంతరం పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు గాని సంక్షేమ ఫలాలు గాని ఏమాత్రం అందడం లేదని అయినప్పటికీ ఎక్కడ నిరుత్సాహపడకుండా ఇంచార్జ్ సరిత నాయకత్వంలో ఇప్పటికి పార్టీ కోసం శ్రమిస్తూ పార్టీ పిలుపు మేరకు పని చేస్తున్నారని అన్నారు. గల్లి నుండి ఢిల్లీ దాక బడుగు బలహీనవర్గాల ప్రజలు రాజకీయంగా ఎదగాలని సంకల్పంతో 42 శాతం రిజర్వేషన్ బీసీల కల్పిస్తూ ఏఐసిసి అగ్రనేత పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో ముందుకు సాగుతున్న తరుణంలో అందుకు భిన్నంగా గద్వాల బీసీ నాయకత్వంపై అధిష్టానం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు కాంగ్రెస్ పార్టీ గద్వాలలో ప్రతిష్టాత్మకంగా ఉండాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో సరితమ్మ వర్గీయులకే అవకాశం కల్పించాలన్నారు. 2023 అసెంబ్లీలో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సరితమ్మ అధ్వర్యంలో ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేశారు. నియోజకవర్గంలోని కొన్ని శక్తులు ఆమె ఓటమికి కుట్రలు చేసిన నైతికంగా ఆమె ప్రజల మనన్నలు పొందిన నేతగా ఎదిగినా బహుజన బిడ్డగా చోటు దక్కించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ కోసం ఓటు వేసిన కార్యకర్తలను విస్మరించి దొడ్డిదారిన వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే లను ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి సంక్షేమ పథకాలు వారికి అందేలా ప్రోత్సహించడం ఎంత వరకు సమంజషం అని నిలదీశారు.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వారిని కాదని ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి అరు గ్యారెంటీలు ఎలా వర్తింపజేస్తారో అదిష్టానాన్ని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే తాను ఏ పార్టీలో ఉన్నాడో తనకే తెల్వదని, అలాంటప్పుడు పార్టీ కండువ కప్పుకోకుండా కాంగ్రెస్ పార్టీ సమావేశాలో ఏ విధంగా పాల్పడుతున్నారో అదిష్టానం తెలుసుకోవాలన్నారు. గద్వాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమైన సమయంలో పార్టీని బలహీనపరచడానికి ప్రత్యర్థులు కుట్రలు పనుతున్నారని ఆరోపించారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారి కాకుండా దొడ్డిదారిన వచ్చిన నాయకులకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశాలు కల్పిస్తే గద్వాల నుంచి గాంధీభవన్ కు పాదయాత్ర చేస్తామని హెచ్చిరించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు ఎన్ రాజారెడ్డి,మధుసూదన్ బాబు,బల్గేర నారాయణ రెడ్డి, మహ్మద్ ఇసాక్,మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్,జనరల్ సెక్రటరీ యెస్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,పులిపాటి వెంకటేష్, డి.ఆర్,శ్రీధర్, కోటేష్,వాకిటి సంజీవులు,యూసూఫ్,ఎస్.కృష్ణ, మహేష్,పార్వతీ,అడ్వకేట్ షాఫీవుల్లా,సురేష్, నాగరాజు,పాతపాలెం ఆనంద్ గౌడ్, మహానంది రెడ్డి, పటేల్ శ్రీనివాసులు, అరగిద్ద బాలకృష్ణ,సీసాల వెంకట్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## గోదావరి పరివాహక ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు, పాకాల సరస్సు పరిరక్షణపై పార్లమెంట్‌లో చర్చించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ జిల్లా 21 (నమస్తే ఉదయం బ్యూరో): వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు, పచ్చదనం పెంపు కోసం కేంద్రం చేపట్టిన కార్యక్రమాలు పాకాల సరస్సు అభయారణ్యం పరిరక్షణ అలాగే ఎకోటూరిజం అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ సమాధానం ఇచ్చారు. గోదావరి నది తీరాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాల నష్టాన్ని సమగ్రంగా బేరీజు వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ గ్రీన్ ఇండియా మిషన్ లో భాగంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో చేపడుతున్న చర్యల గురించి మంత్రి వివరించారు. అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా పర్యావరణ అసమతుల్యత సంభవించి గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న నష్టాల గురించి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేస్తూ లోక్ సభ దృష్టికి సమస్యను తీసుకు వచ్చారు.



జాతీయ గ్రీన్ ఇండియా మిషన్ మొక్కల పెంపకం ప్రాజెక్టు గురించి, పాకాల వన్యప్రాణి సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరణ కోరారు. ఇటీవలే కాలంలో ఎకోటూరిజం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై జాతీయ గ్రీన్ ఇండియా మిషన్ విడుదల చేస్తున్న నిధుల గురించి కూడా ఎంపీ తన ప్రశ్న లో ప్రస్తావించారు. కేంద్ర మంత్రి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పాలసీ విధానాలు సంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఇసుకు అక్రమ రవాణా ను అరికట్టేందుకు తమ వైపు నుండి సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. అక్రమ కార్యకాలపాల నిరోధానికి 2016, 2020 లో పర్యావరణ శాఖ నిర్దేశించిన గైడ్ లెన్స్ ప్రకారం తీసుకుంటున్న చర్యల గురించి మంత్రి వివరించారు. వరంగల్ లో గ్రీన్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో కార్యాచరణ సమగ్రంగా కొనసాగుతుందని మొక్కల పెంపకం పచ్చదనం విస్తరణ విషయం లో తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రణాళిక వివరాలు అందాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉంది

### పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి

కూకట్‌పల్లి, జూలై 21 (నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్, అరికెపూడి గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి అన్నారు. సోమవారం వివేకానంద నగర్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పిఏసి చైర్మన్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బోనాల జాతర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీకాంత్, శ్రీనివాస్, సంజీవరెడ్డి, రాజు యాదవ్, శ్రీధర్ రావు, లక్ష్మయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## 150 ఏళ్లుగా ముద్దపురం కుటుంబం ఘటాలు సమర్పించడం అదృష్టంగా ఉంది

### ప్రముఖ సమాజ సేవకులు ముద్దపురం సహదేవ్ గౌడ్

కూకట్‌పల్లి, జూలై 21 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ లో వందల ఏళ్ల నాటి చరిత్ర గల దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన అమ్మవారికి150గా ఏళ్ల శ్రీ పోచమ్మ తల్లికి మొదటి ఘటం సమర్పించడం చాలా అదృష్టంగా ఉందని ముద్దపురం సహదేవ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ముద్దపురం సహదేవ్ మాట్లాడుతూ బోనాల పండుగ ఉత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటమాదిరిగానే ఈసారి కూడా అమ్మవారికి ఘటం సమర్పించడం పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నానని, ఆ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని యావత్ రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కంచి మహేందర్, కే.రమేష్, కే.అనిల్, కే.రాజు, కే.పాండు, వారాల స్వామి, శివ, అభినవ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆషాడమాస బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా గణేష్

కూకట్‌పల్లి, జూలై 21 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల ఎల్లమ్మ, పోచమ్మ, మహంకాలమ్మ, మరెమ్మ, నాగమ్మ దేవాలయాల్లో నిర్వహించిన ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మన అందరిపైన ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండేవిదంగా అమ్మవారి చల్లని చూపు అందరి పైన ఉండాలని వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, సంగమేష్, రవీందర్, యాదగిరి శ్రీను, జనార్దన్, మల్లేష్, నాగరాజు, రవి, వెంకటకృష్ణ, రాజు, నరేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య సిఎన్జి గ్యాస్ స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేలు



వరంగల్ జులై 21 (నమస్తే ఉదయం బ్యూరో): హన్మకొండ మడికొండ హైదరాబాద్ హైవే లో ఆదిత్య నూతన సిఎన్జి గ్యాస్ స్టేషన్ ను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల , పౌర సంబంధాల శాఖ %ఢ% ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, దొంతి మాధవరెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733